తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
26 మార్చి 2024
పేజీలు : 08



# చేవెళ్లకు చేయూత..!

## ఇదే నా గమ్యం..గమనం





ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి..

- నాపై నమ్మకంతో మరొకసారి గెలిపిస్తారని ఆశిస్తున్నా..
- ఆదరణ చూసి ఓర్వలేనివారు ఆగమాగమైతుండ్రు
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి ప్రత్యేక ముచ్చట్లు

మిగతా2లో

**హైదరాబాద్ బ్యూరో/చేవెళ్ల, మార్చి 25 (జనంసాక్షి) :**

ప్రజలందరికీ సేవ చేసుకోవాలనే సంకల్పంతో వైద్యవృత్తిని కాదని రాజకీయాల్లోకి వచ్చా. వారికి సేవ చేసుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా. ఇప్పటివరకు శక్తివంచన లేకుండా, పారదర్శకంగా ప్రజల పురోగతి కోసం పాటుపడుతున్నా. నా చివరి శ్వాసవరకూ ఇదే పంథాతో కొనసాగుతానని చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి ఉద్ఘాటించారు. తనను ప్రజలు మరొకసారి ఆశీర్వదించి పార్లమెంట్‌కు పంపుతారని బలంగా విశ్వసిస్తున్నట్టు పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా ప్రజల్లో వస్తున్న ఆదరణ, ఆప్యాయతలు చూసి ప్రత్యర్థులు ఓర్వలేక నిందారోపణలు చేస్తున్నారని, ఎంత అడ్డుకోవాలని చూసినా ప్రజలవైపే తన అడుగులు పడుతుంటాయని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో 'జనంసాక్షి'తో ఆయన ప్రత్యేకంగా ముచ్చటించిన అంశాలు ఆయన మాటల్లోనే.!

## ప్రజల్లో నూతనోత్తేజం

# వెల్లివిరియాలి

- హెూలీ సంబురాల్లో కౌన్సిలర్ తొండాపు రోహిణి బ్రహ్మనందరెడ్డి
- రంగుల మయంగా మారిన వార్డులు, కాలనీలు, గ్రామాలు
- కాలనీల్లో, చిన్నారులు, యువకుల కేరింతల మోత
- ఇందూ అరణ్య పల్లవి అపార్ట్మెంట్లో ఘనంగా హెూలీ సంబురాలు



**ఇబ్రహీంపట్నం, మార్చి 25 ( నం సాక్షి) :**

ఆనందోత్సాహాల నడుమ హెరీలీ సంబరాలు చిన్నారులు, యువకులు, పెద్దలు ఘనంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హెరీలీ పండుగ ఘనంగా జరుపుకున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో, వార్డులలో, కాలనీలలో హెరీలీ సంబురాలు జరుపుకున్నారు. చిన్నారుల కేరింతలు.. యువకుల బ్యాండ్ మేళ నృత్యాలు.. ఒకరిపై మరొకరు ప్రేమతో రంగులు చల్లుకోవడంతో హెరీలీ పండుగకు ఇబ్రహింపట్నం నియోజకవర్గంలో ఒక ప్రత్యేక కళ వచ్చింది. ఆదివారం రాత్రి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో కాముని దహనం నిర్వహించారు. సోమవారం ఉదయం 6 గంటల నుండి

## రాష్ట్ర ప్రభుత్వం పెంచిన టెట్ ఫీజు

# వెంటనే తగ్గించాలి

### ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శిలి చింతకాయల ఝాన్సీ



**ఇబ్రహీంపట్నం, మార్చ్ 25 (జనం సాక్షి)**

తెలంగాణలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)-2024కి సంబంధించిన ఫీజులను పెంచడం పేద నిరుద్యోగ అభ్యర్థులకు అన్యాయం చేయడమే అని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన టెట్ నోటిఫికేషన్ కు ఈనెల 27 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమవుతుంది. అయితే ఈసారి అప్లికేషన్ ఫీజులు భారీగా పెంచడంతో నిరుద్యోగుల పైన ఫీజుభారం మోపడమే అవుతుందని మండిపడ్డారు.

## పారిశుద్ధ్య కార్మికులతో కార్పొరేటర్ హెూలీ సందడి



**రాజేంద్రనగర్, మార్చి 25(జనం సాక్షి)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్దేవ్పల్లిలో భాజపా పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి నివాసంలో హెూలీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం ఉదయమే ఆయన స్నేహితులు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హెూలీ పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు తోకల శ్రీశైలం రెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేవెళ్లకు చేయూత..!

మొదటి పేజీ తరువాయి..

వెటర్నరీ వైద్యుడిగా గుర్తింపు పొందాను. పార్టీ పరిశ్రమలను నెలకొల్పి ఆర్థికంగా బలపడ్డాను. అయినప్పటికీ ఏనాడూ ప్రభుత్వ కాంట్రాక్టులు ఆశించలేదు. పైరవీల కోసం పార్టీ అధినేతల చుట్టూ తిరగలేదు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే రాజకీయాల్లోకి వచ్చా. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాజకీయ అవకాశం కల్పించడంతో ఐదేళ్లు నిజాయితీగా లోక్‌సభలో తెలంగాణ గొంతుకగా పని చేశా. పార్లమెంట్ సాక్షిగా 385 ప్రశ్నలు లేవనెత్తా. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నావంతు ప్రయత్నం చేశా. నాకు నేనుగా పార్టీ మారలేదు. నా సేవలు, ప్రజల్లో నాకున్న మంచి పేరును గుర్తించే కాంగ్రెస్ అధిష్ఠానం పార్టీలోకి ఆహ్వానించింది. లోక్‌సభ నియోజకవర్గం అభివృద్ధి కోసమే పార్టీ మారాల్సి వచ్చింది. గత ఐదేళ్లలో వివాదాలకు దూరంగా ఉన్నా. ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించుకున్నా. ఇంకెన్నేండ్లయినా జనం మధ్యనే ఉంటా.. వారికోసమే పనిచేస్తా.

## గ్రామాల కల నెరవేరింది..

చేవెళ్ల ప్రాంత ప్రజల చిరకాల డిమాండ్ జీవో 111 రద్దు వెనుక నా కృషిఎంతో ఉంది. నా ఒత్తిడి మేరకే గత ప్రభుత్వం జీఓను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించడం నాకు




సంతోషాన్నిచ్చింది. మొత్తానికి 84 గ్రామాల దశాబ్దాల కల నెరవేరింది. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్లో కేసుల కారణంగా సమస్య ఇప్పటికీ అలాగే అపరిష్కృతంగా ఉండిపోయింది. అధికారంలో ఉన్న ప్రభుత్వంతోనే సమస్యకు పరిష్కారం లభిస్తుంది. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు 42 కిలోమీటర్ల వరకు నాలుగు లేన్ల విస్తరణ కోసం రూ.1,000 కోట్లు మంజూరు చేయించా. ఇప్పటికే భూ సేకరణ పూర్తయింది. ఎన్జీటీలో కేసులతో పనుల్లో కొంత జాప్యం చోటు చేసుకుంది. ఎంపీగా మళ్లీ అవకాశం కల్పిస్తే వచ్చే ఐదేళ్లలో పనులు పూర్తి చేయిస్తా. ఇందుకోసం గతంలో నన్ను నమ్మి నా వెంట నడిచిన కేడర్‌తో పాటు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీలోని కేడర్‌ను సమన్వయం చేసుకుని ముందుకు వెళ్తా. ఏదో ఆశించి పార్టీ మారలేదు.. కేవలం నన్ను నమ్మి అండగా నిలిచిన ప్రజల సంక్షేమానికే నిర్ణయం తీసుకున్నా. నాపై ఉన్న అభిమానమే నన్ను మళ్లీ ఎంపీగా గెలిపిస్తుంది.

## అభివృద్ధిలో తగ్గేదెలే..

ఐదేళ్లలో ఎంపీగా అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాను. షాబాద్‌కు రూ.350 కోట్లతో కైటెక్స్, సింటెక్స్, వెల్స్‌పన్ వంటి సంస్థలను తీసుకురావడంలో నా కృషి ఉంది. సొంత నిధులతో ఏడు అంబులెన్స్ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు గిఫ్ట్ ఏ స్మైల్ పథకం కింద అందజేశా. 104 మంది దివ్యాంగులకు మూడు చక్రాల 'సైకిళ్లను పంపిణీ చేశా. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.5,180 కోట్లు మంజూరు చేయించా. శంకర్‌పల్లిలో మేధా రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయించాను. కెపాసిటీ, కాలిబర్, ఏంటో చూపించిన. శంషాబాద్, వికారాబాద్ మున్సిపాలిటీలకు రూ.110 కోట్ల చొప్పున మంజూరుతో పాటు గండిపేట లేక్ బ్యూటిఫికేషన్ కోసం రూ.100 కోట్లు విడుదల చేయించా. వికారాబాద్ ప్రజల దశాబ్దాల కల అయినటువంటి రైల్వే బ్రిడ్జి కోసం పోరాటం చేసి, రూ.110 కోట్లు నిధులు తెప్పించా. చేవెళ్లలో బస్ స్టేషన్ ఆధునికీకరణ, రూ.50 లక్షల సొంత నిధులతో చేవెళ్ల స్టేడియం పునరుద్ధరణ వంటి కార్యక్రమాలు చేపట్టాను. చేవెళ్లకు మరింత చేయూతనిచ్చేందుకు 'హస్తం'తో దోస్తానా కుదిరింది. ఇది ప్రజలకు సుస్థిరపాలన అందించేందుకు తోడ్పడుతుంది. ప్రజాబలంతో పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొంది మళ్లీ చేవెళ్ల ప్రజలకు తోడుంటా..

# శరణు ఘోషతో మార్మోగిన శ్రీ హరిహర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయం

ఎల్బీనగర్, మార్చి 25 (జనం సాక్షి)

ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలో డిఫెన్స్ కాలనీ నందు శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి పదునెట్టాంబడి మహా పడిపూజ ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రివర్యులు మల్కాజ్గిరి బిజెపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్, మహబూబ్ నగర్ బిజెపి పార్టీ అభ్యర్థిని డీ.కే అరుణ, ఆలయ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి ఆలయ చైర్మన్ వంగ చంద్రారెడ్డి పాల్గొన్నారు. శ్రీ జగద్గురువులు శ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య భారతి మహాసంస్థాన పరిపాలిత వారి అనుగ్రహంతో, బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామశరన్ శర్మ గురుజీ (టివి.5) హిందూధర్మం జ్యోతిష్యులు, చాముండేశ్వరి గురుదత్తపీఠం వ్యవస్థాపకులు, మైసూర్ దత్తపీఠం ఆస్థాన విద్వాంసులు ఆచార్యబ్రహ్మత్వంలో, శ్రీ రమణ గురుస్వామి, రాజేష్ పాండ్ పర్యవేక్షణలో పూజాకార్యక్రమాలు జరుగును. శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి వారి దేవలయ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి, దేవాలయ ధర్మకర్తల సమక్షంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతున్నవి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి గడ్డం మంగారెడ్డి,



ఆలయ డైరెక్టర్లు సద్ది సందీప్ రెడ్డి, లంకల రమేష్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, విజ్జేశ్వర్ రెడ్డి, అంజయ్య గుప్తా, హరీష్ రెడ్డి, నిర్మలేష్ గుప్తా, హరి కృష్ణ గుప్తా, మణిపాల్ రెడ్డి, మల్లికార్జున్ గుప్తా, సూర్య ప్రకాష్ గుప్తా, కేశవరెడ్డి, బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాలో ఉత్సాహంగా ఉల్లాసంగా హెూలీ వేడుకలు



వికారాబాద్ రూరల్ మార్చి 25 (జనం సాక్షి)

వికారాబాద్ జిల్లాలో యువతీ యువకులు ఉత్సాహంగా ఉల్లాసంగా ఘనంగా హెూలీ వేడుకలు నిర్వహించారు వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కిషన్ నాయక్ తండాలో వెంకటాపూర్ తాండవాసులు గిరిజనులు డిజె సౌండ్ లతో ఆటలు ఆడుకో పాటలు పాడుకో హెూలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు పిఎసిఎస్ మాజీ చైర్మన్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన మహిళలు నృత్యాలు చేస్తూ తాండ నాయక్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో హెూలీ వేడుకలు నిర్వహించుకున్నారు అనంతరం తండా వాసులందరికీ కిషన్ నాయక్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తన నివాసంలో హెూలీ వేడుకలు జరుపుకున్నారు పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి అనంత్ రెడ్డి గోపాల్ ముదిరాజ్ పిఎసిఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి ఆధ్వర్యంలో భారీ హెూలీ వేడుకలు జరిగాయి బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వద్ద నందు జర్నలిస్టు ల తమతంలో హెూలీ వేడుకలు జరుపుకున్నారు జిల్లాలోని మర్పల్లి మోమిన్ పేట కోటిపల్లి బంట్వారం ధారూర్ మండలాల్లో రాజకీయాలకతీతంగా యువతీ యువకులు హెూలీ సంబరాలు మునిగితేలేరు ఈ హెూలీ వేడుకల్లో అధికారులు రాజకీయాల కతీతంగా ప్రజాప్రతినిధులు జర్నలిస్టులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల్లో నూతనోత్తేజం వెల్లివిరియాలి

మొదటి పేజీ తరువాయి..

మధ్యాహ్నం 2 గంటల వరకు వివిధ గ్రామాల్లో చిన్నారులు, యువకులు ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ, కోడిగుడ్లు కొట్టి హెూలీ వేడుకలు జరుపుకున్నారు. చిన్న, పెద్ద అనే తారతమ్యం లేకుండా ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా గ్రామాల్లో మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్ హెూలీ వేడుకల్లో పాల్గొని ఆనందంగా హెూలీ పండుగ నిర్వహించారు. అనంతరం ఇంట్లో చేసిన తీపి వంటకాలను కుటుంబ సభ్యులతో కలిసి ఆరగించారు. గ్రామాల్లో ఒక అపురూపమైన స్పందన చిన్నారులు, యువకులు సృష్టించారు. మొత్తంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు హెూలీ సంబురాల నడుమ ఆనందోత్సవాలతో, చిన్నారుల కేరింతల నడుమ రంగుల మయంగా మారాయి. ముఖ్యంగా హెూలీ పండుగను పురస్కరించుకుని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డు ఇందూ అరణ్య పల్లవి అపార్ట్ మెంట్స్ లో స్థానిక కౌన్సిలర్లు తొందాపు రోహిణి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో హెూలీ సంబురాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...ప్రకృతి ప్రసాదించిన అన్ని రంగులతో ఆనందదాయకమైన జీవితాన్ని గడపాలని, ప్రజల జీవితాల్లో ఆనందోత్సవాలు, నూతన ఉత్తేజం వెల్లి విరియాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. అనంతరం ఆమె ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. హెూలీ సంబురాల్లో పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం పెంచిన టెట్ ఫీజు వెంటనే తగ్గించాలి

మొదటి పేజీ తరువాయి..

టెట్ పరీక్ష ఫీజు 2021లో 200,2022 లో 300,2023 గతేదాది 2 పేపర్లకు కలిపి రూ.400 ఫీజు నిర్ణయించారు. ఈ నోటిఫికేషన్ లో ఒకట పేపరకు దరఖాస్తు చేసుకుంటే రూ.వెయ్యి. రెండు పేపర్లకు రూ.2వేలు చెల్లించాల్సి వస్తుంది.ఒకేసారి ఫీజు పెంచడం కారణంగా అభ్యర్థులు అనేక రకాలుగా ఆర్థిక సమస్యలతో ఇబ్బందికి గురవుతారని ప్రభుత్వం నిరుద్యోగుల పైన అప్లికేషన్ల పేరుతో వసూలు చేసేటువంటి వైఖరి సరికాదని అన్నారు.ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చినటువంటి హామీలు అమలుకు నోచుకోవు అనడానికి నిదర్శనం ఇదేనని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పోటీ పరీక్షలకు ఎలాంటి అప్లికేషన్ ఫీజులు వసూలు చేయమని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ నేడు అప్లికేషన్ల ఫీజు పేరుతో భారీగా వసూలు చేయడం నిరుద్యోగ యువతకు అన్యాయం చేయడమే అని అన్నారు.ప్రజా ప్రభుత్వమంటే ఇదేనా ప్రజా ప్రభుత్వమంటే.. ఫీజుల పెంచడం, నిరుద్యోగులపై భారం మోపడమేనా..? ఫీజులను 150 - 300శాతం పెంచడమేనా. ? టెట్ ఫీజుల పెంపుపై ప్రభుత్వం పునరాలోచించాలి. పెంచిన ఫీజులను తగ్గించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అన్నారు. లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం. ఈ ఉద్యమంలో నిరుద్యోగుల ఆగ్రహానికి గురికాక తప్పదు అని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# మణికొండ భాజపా ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు

రాజేంద్రనగర్, మార్చి 25(జనం సాక్షి)

మణికొండ మున్సిపాలిటీ మర్రిచెట్టు సర్కిల్లో భాజపా ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు సందడిగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జిల్లా ఇన్చార్జ్ హైదరాబాద్ టి. అంజన్ కుమార్ గౌడ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కె. నరేందర్ రెడ్డి బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు సి. బీరప్ప, కౌన్సిలర్స్ శ్రీకాంత్ స్వామి, శ్వేతా, కో ఆప్షన్ మెంబెర్స్ సిద్దప్ప, లక్ష్మీ, జిల్లా నాయకులు నాగేష్ యాదవ్, నాయకులు ఇందిరా, వేణు, రవికాంత్ రెడ్డి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి, మార్చి 25 (జనంసాక్షి) :** హాఫీజ్ పేట్ డివిజన్ పరిధి హుడా కాలనీలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి లలితా నగరేశ్వర దేవాలయం ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ సోమవారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాశస్త్యాన్ని తెలుసుకొని కన్యకా పరమేశ్వరి అమ్మవారికి జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆశీర్వాదంతో పాటు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి మహిమ ఎంతో ప్రాశస్త్యమైందని, ఎక్కడ అమ్మవారి ఆలయం ఉన్న అక్కడ భక్తుల నిత్య పూజలు, కైంకర్యాలు కొనసాగుతుంటాయని అన్నారు. అశేష భక్త జనాన్ని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు నిరంతరం తన కరుణాకటాక్షాలతో సంరక్షిస్తున్నందున భక్తులు కూడా అంతే స్థాయిలో అమ్మవారిని పూజించి మొక్కులు చెల్లించుకుంటారని జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. ఆఫీస్ పెట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రవి కుమార్ నాయి, సురేష్ గౌడ్, ప్రవీణ్ కుమార్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ గుప్త, హోప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండా విజయ్ కుమార్, కోటేశ్వరరావు, కృష్ణ, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

# హోలీ పండుగ సంబరాలు

## పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్



**ఎల్బీనగర్, మార్చి 25, (జనం సాక్షి) :** హోలీ సంబరాల్లో సరదాగా పాల్గొని సందడి చేసిన టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులు నింగిలోని ఇంద్రధనస్సులోని రంగులు నేలపై సందడి చేసే రోజు రంగుల మాయమైన హోలీ చెడుపై మంచి సాధించిన విజయంగా కామ దహనంతో హోలీ పండుగను జరుపుకోవడం జరుగుతుంది. అయితే రసాయనాలు కలిగిన రంగులు వాడి చర్మానికి హాని కలిగించుకోవడమే కాకుండా నీటిని కూడా వృధా చేయడం జరుగుతుందని, అలా కాకుండా మధుసూదన్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో సహజ సిద్ధమైన పొడి రంగులతో ఒక సందేశాత్మకంగా హోలీ పండుగను జరుపుకోవడం ఆనందదాయకం అని పలువురు పర్యావరణ ప్రేమికులు వారికి శుభాభినందనలు వారి కుటుంబ సభ్యులకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ హోలీ సంబరాలను సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# చక్రీపురంలో ఘనంగా హోలీ




**కాప్రా, మార్చి 25 (జనంసాక్షి) :** చక్రిపురం కాలనీలో ఆదివారం రాత్రి కాలనీ సభ్యులందరూ కలిసి కామ దహనం చేశారు. అనంతరం సోమవారం ఉదయం ఘనంగా హోలీ పండుగ లో పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు అభిమానంతో రంగులు చల్లుకొని, మిఠాయిలు తినిపించుకున్నారు, శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చక్రిపురం కాలనీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి, బుచ్చిరెడ్డి, అశోక్, జగన్మోహన్ రెడ్డి, మురళి%ఓ% అర్జున్, వరాల ఆశిష్ గుప్తా, వెంకటేష్, మాన్సింగ్, ఆంజనేయులు, గంగిరెడ్డి, యాకయ్య, శంకర్ నాయక్, వెంకటేష్ జనార్ధన్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయ స్వామి ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలి

## అన్ని దానాల కన్నా అన్న సమర్పణ గొప్పది

## మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్




**తాండూరు మార్చి 25(జనంసాక్షి) :** దత్తాత్రేయ స్వామి ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలని.మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం పౌర్ణమి సందర్భంగా గాను గాపూర్ లో వెలిసిన శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో కొలువుదిరిన శ్రీ దత్తాత్రేయ స్వామిని భక్తి శ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు వేదమంత్రో చరణలతో ఆశీర్వదించి మరేన్నో ఉత్తమ పదవులు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేస్తూ ఘనంగా సన్మానించారు. పౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నసమర్పణ నిర్వహించారు.ఈ సందర్భంగా ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ మాట్లాడుతూ పౌర్ణమి పురష్కరించుకొని అన్నసమర్పణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అన్ని దానాలకన్నా అన్నసమర్పణ గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్ సతీమణి వర్త్య కిష్టమ్మ,కూతురు వర్త్య ప్రశాంతి తదితరులు ఉన్నారు.



# మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాలి

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి

**మహేశ్వరం, మార్చి 25 (జనం సాక్షి) :** మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డిఅన్నారు. హోలీ పండుగ పురస్కరించుకుని మహేశ్వరం నియోజకవర్గం, ఆర్కే పురం డివిజన్ లో జరిగిన హోలీ పండుగ ఉత్సవలల్లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి పాల్గొని చిన్నారులతోకలసి సందడి చేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ హోలీ పండుగ సందర్భంగా కొత్త వెలుగులు తెస్తుందని గుర్తు చేశారు. అంతేకాకుండా ఈ సంవత్సరం సహజసిద్ధమైన రంగులను వాడి హోలీ పండుగలు జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. మన భారత దేశ సంస్కృతిని ప్రపంచ దేశాలు ఎంతో గౌరవిస్తాయని తెలిపారు.



# వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటి చైర్మన్‌గా పాండాల శివకుమార్ గౌడ్

**కాప్రా, మార్చి 25 (జనంసాక్షి) :** ఆలయాలు మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిభింబాలుగా నిలుస్తాయని వాటి విశిష్టతను భవిష్యత్ తరాలకు తెలియజేయాలని ప్రముఖ వ్యాపారవేత్త పాండాల శివకుమార్ గౌడ్ అన్నారు. రాజపేట మండలం పాముకుంట గ్రామంలోని 12 పడగల శ్రీదేవి, భూదేవి నమేత వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటి చైర్మాన్ గా కుషాయిగూడకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పాండాల శివకుమార్ గౌడ్ ను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ పూజారి తిరుణహరి నరేష్ అధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో గ్రామస్తులు శివకుమార్ గౌడ్ ను చైర్మాన్ గా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా శివకుమార్ గౌడ్ దేవాలయ కమిటి సభ్యులతో కలసి ప్రత్యేక పూజలు చేశారు. శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఆలయక కమిటీ సభ్యులు, గ్రామాస్తుల సహకారంతో ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని అన్నారు. ఎంతో విశిష్టత కలిగిన ఈఆలయ అభివృద్ధి కమిటీకి చైర్మాన్ గా తనను ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ పూజారి నరేష్, రాపోలు అమరేందర్రెడ్డి, విశ్వాస్ రెడ్డి, వుండరికాన్ రెడ్డి, పిచ్చిరెడ్డి, శకర్, గంగిశెట్టి రాజు, రాములునాయక్, బాల్ రాజు, రాంజీనాయక్, బాల్ లక్ష్మి, రమేష్ నాయక్, స్వామి, నరేష్ రెడ్డి, జంగారెడ్డి, అనిల్, నీలంసాగర్, బాలకిషన్, శ్రీను కమిటి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రధనస్సు రంగుల జీవితాలు వెలిగిపోవాలి





**శంషాబాద్, మార్చి 25 (జనంసాక్షి )** శంషాబాద్ మున్సిపల్ చైర్మెన్ సుష్మా రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసం పౌర్ణమి రోజున హోలీ పండుగను నిర్వహిస్తారు. హోలీ పండుగ వసంత రుతువు ఆగమనాన్ని సూచిస్తుంది. ఇంద్రధనుస్సులోని రంగుల్లా మున్సిపాలిటీ ప్రజల జీవితాలు వెలిగిపోవాలి. దేవుడు మీకు జీవితంలో ఆనందపు రంగులు, స్నేహపు రంగులు, ప్రేమ యొక్క రంగులు ఇవ్వాలన్నారు. జీవితంలో అన్ని రకాల రంగులు ఉండాలన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.